# టన్నెల్ కూలిన ఘటన
# దురదృష్టకరం

■ టన్నెల్‌లో చిక్కుకున్నవారిని సురక్షితంగా రప్పించేందుకు అవసరమైతే భారత సైన్యం సహకారం తీసుకుంటామన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, నవభూమి ప్రతినిధి:** ఆ ఎనిమిది మందిని సురక్షితంగా రక్షించుకునెందుకు భారత సైన్యం సహకారం తీసుకుంటాం రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,సి.ఎస్ తో రాష్ట్ర ప్రభుత్వం సమిష్టిగా నిర్ణయం తీసుకుని రిస్క్యూ టీం లను రప్పిస్తున్నాం విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్నాం అగ్నిమాపక విపత్తు నిర్వహణ డి.జీ ఆధ్వర్యంలో రిస్క్యూ టీంలు పనిచేస్తున్నాయి అవసరమైన వైద్య సేవల కోసం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచా ఐ. జీ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం భద్రతా చర్యలు చేపట్టారు చనీటిపారుదల శాఖా అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు రంగంలోకీ దిగిన సింగరేణి రిస్క్యూ టీంలు ఈ రాత్రికి ఘటనా స్థలికి చేరుకోనున్న ఆర్మీ రిస్క్యూ టీం టన్నెల్ లో ఈ తరహా సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు కాపాడే రిస్క్యూ టీంలు ఇక్కడికి రానున్నాయి లోపట బాగంలో వెంటిలేషన్ కు ఇబ్బంది లేదు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం ప్రపంచంలోనే టన్నెల్ తవ్వకంలో రాబిన్ సంస్థ పేరెన్నికగలది మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్.ఎల్.బి.సి టన్నెల్ తవ్వకాలలో ప్రమాదం జరిగిందన్న విషయం తెలుసుకుని హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్నారు. సంఘటనా స్థలిని పరిశీలించడంతో పాటు లోపట చిక్కుకున్న వారిని కాపాడడం కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకు గాను దోమలపెంటలోని జే. పి గెస్ట్ హౌస్ లో సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి తెలంగాణా అగ్నిమాపక,రిస్క్యూ టీం డి. జి నారాయణ రావు,ఐ. జి సత్యనారాయణ నాగర్ కర్నూల్ కలెక్టర్ తో పాటు రాబిన్ సంస్థ కు చెందిన లెన్ మైనార్డ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సొరంగంలో చిక్కుకున్న మిగిలిన ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డి పని చేస్తుందన్నారు అందు కోసం ఇప్పటికే సింగరేణి కి చెందిన రిస్క్యూ టీం లు రంగంలోకి దిగాయని ,భారత ఆర్మీ కి చెందిన రిస్క్యూ టీం లతో తాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడామని ఈ రాత్రి వరకు ఆ టీం ఇక్కడికి చేరుకుంటుందని ఆయన వెల్లడించారు అంతే గాకుండా టన్నెల్ వద్ద ప్రమాదాలు సంభవించినప్పుడు రంగంలోకి దిగి కాపాడే టీంలతో కుడా మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఈ మధ్య కాలంలో ఉత్తరఖండ్ రాష్ట్రంలో ఈ తరహా సంఘటన చోటు చేసుకున్నప్పుడు రంగంలోకి దిగి ప్రాణాపాయం లేకుండా కాపాడిన టీం ను కుడా రంగంలోకి దింప నున్నట్లు ఆయన తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లతో పాటు ఉన్నత స్థాయి ప్రభుత్వ యంత్రాంగం ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు గాను ఎప్పటికప్పుడు సమాలోచనలు చేస్తూ సమిష్టి నిర్ణయం తీసుకుంటున్నామన్నారు అగ్నిమాపక డి.జి నారాయణ రావు ఆధ్వర్యంలో రీస్క్యూ టీం పనిచేస్తుండగా ఐ. జి సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బృందాలు సహాయ సహకారాలు అందిస్తున్నాయాన్నారు ఇప్పటికే వైద్య బృందం అంబులెన్స్ లను సిద్దంగా ఉంచామన్నారు నీటిపారుదల శాఖాధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వారిని కాపాడేందుకు చేపడుతున్న చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు అయితే వెంటిలేషన్ కు ఇబ్బంది లేదన్నారు. టన్నెల్ తవ్వకంలో



రాబిన్ సంస్థ ప్రపంచ స్థాయిలో పేరెన్నికగన్నదన్నారు లోపట చిక్కుకున్న ఆ ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడమే ప్రభుత్వం ముందున్న సవాల్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు ప్రమాదంలో చిక్కుకున్న ఆ ఎనిమిది మందిలో ప్రాజెక్ట్ ఇంజినీర్,సైట్ ఇంజినీర్ తో పాటు ఇద్దరు మిషన్ ఆపరేటర్లు, నలుగురు వర్కర్లు ఉన్నారని ఆయన వివరించారు వారి వివరాలను ఆయన మీడియా కందించారు. వారి వివరాలు

1..మనోజ్ కుమార్ ఉత్తర ప్రదేశ్
2.. శ్రీనివాస్ ఉత్తర ప్రదేశ్
3.. సందీప్ సాహు (కార్మికుడు)జార్కండ్
4.. జటాక్స్ (కార్మికుడు)జార్కండ్
5..సంతోష్ సాహు (కార్మికుడు)జార్కండ్
6.. అనూజ్ సాహు (కార్మికుడు)జార్కండ్
7..సన్నీ సింగ్ (కార్మికుడు)జమ్మూ కాశ్మీర్
8.. గురుప్రీత్ సింగ్ (కార్మికుడు)పంజాబ్

టన్నెల్ తవ్వకాలు మొదలు పెట్టిన ఏజెన్సీ నిర్వాహకులు చెప్పే కథనం ప్రకారం అకస్మాత్తుగా లోపటికి నీరు,మట్టి 8 కిలోమీటర్ల మేర రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని భావించాల్సి ఉందన్నారు నిర్వాహకులు పనిని నిలిపి వేసి బయటకు రావడంతో పాటు వీలున్నంత వరకు సిబ్బందిని బయటకు తీసుకొచ్చారన్నారు. ఏదైతే టన్నెల్ బోర్ మిషన్ ,వద్ద పని మొదలు పెట్టారో అక్కడికి నీరు,మట్టి చేరుతుండడంతో పాటు ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మిషన్ మీద ఉన్న వారు,వెనుక భాగంలో ఉన్న వారు బయటకు రాగలిగారని మిషన్ ముందు భాగంలో ఉన్న వారు అందులో చిక్కుకున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.

**ఎస్సెల్బీసీ సొరంగంలో ప్రమాదం దురదృష్టకరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విచారం వ్యక్తంచేశారు**

ఉదయం 8.30 నుంచి 9 గంటల ప్రాంతంలో ఘటన జరిగిందని. హుటాహుటిన 11గంటలకల్లా అధికారులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించినట్లు మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి తో సమీక్ష అనంతరం మంత్రి ఈ ఘటన పై మరిన్ని వివరాలు వెల్లడించారు... సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకున్నారు. ఇందులో ఇండియన్, అమెరికన్ కంపెనీకి చెందిన వారు ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎన్డీఎంఏ, ఎన్డీఆర్ఎఫ్, ఇతర సిబ్బందిని సమన్వయం చేసుకుని సహాయక చర్యలు కొనసాగిస్తున్నం ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, స్పెషల్ టాస్క్ ఫోర్స్, అత్యాధునిక మెషినరీ సహాయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సొరంగంలోని డీవాటరింగ్, డీసిల్టింగ్ పనులు జరుగుతున్నాయి. ఘటన జరగడం దురద్రుష్టకరం సొరంగంలో చిక్కుకున్న వారిలో ఇద్దరు జేపీ అసోసియేట్స్ కంపెనీ ఇంజనీర్లు, నలుగురు జార్కండ్ కు చెందిన కూలీలు, మరో ఇద్దరు అమెరికన్ కంపెనీ రాబింగ్ కంపెనీ ఉద్యోగులు, ప్రపంచంలోనే రాబింగ్ కంపెనీ చాలా పెద్ద కంపెనీ, వివిధ దేశాల్లో 3వేల కిలోమీటర్లకు పైగా టన్నెల్స్ తయారు చేసిన కంపెనీ, సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని కాపాడుతాం అవాంతరాలను అధిగమించి సొరంగాన్ని పూర్తి చేస్తాం ఈ సొరంగం పూర్తయితే 3 నుంచి 4లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.




నవభూమి
తెలంగాణ
అనుబంధం
23 ఫిబ్రవరి,2025 ఆదివారం పేజీలు:4
www.epaper.navabhoomi.in


# సహాయక చర్యలు షురూ..

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, నవభూమి ప్రతినిధి–** ఉదయం 8.30 నుంచి 9 గంటల ప్రాంతంలో ఘటన జరిగిందని.. హుటాహుటిన 11గంటలకల్లా అధికారులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించినట్లు మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి తో సమీక్ష అనంతరం మంత్రి ఈ ఘటన పై మరిన్ని వివరాలు వెల్లడించారు. సొరంగంలో 8 మంది చిక్కుకున్నారు. ఇండియన్, అమెరికన్ కంపెనీకి చెందిన వారు ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎన్డీఎంఏ, ఎన్డీఆర్ఎఫ్, ఇతర సిబ్బందిని సమన్వయం చేసుకుని సహాయక చర్యలు కొనసాగిస్తున్నం ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, స్పెషల్ టాస్క్ ఫోర్స్, అత్యాధునిక మెషినరీ సహాయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సొరంగంలోని డీవాటరింగ్, డీసిల్టింగ్ పనులు జరుగుతున్నాయి. ఘటన జరగడం దురద్రుష్టకరం సొరంగంలో చిక్కుకున్న వారిలో ఇద్దరు జేపీ అసోసియేట్స్ కంపెనీ ఇంజనీర్లు, నలుగురు జార్కండ్ కు చెందిన కూలీలు, మరో ఇద్దరు అమెరికన్ కంపెనీ రాబింగ్ కంపెనీ ఉద్యోగులు, ప్రపంచంలోనే రాబింగ్ కంపెనీ చాలా పెద్ద కంపెనీ, వివిధ దేశాల్లో 3వేల కిలోమీటర్లకు పైగా టన్నెల్స్ తయారు చేసిన కంపెనీ సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని కాపాడుతాం, అవాంతరాలను అధిగమించి సొరంగాన్ని పూర్తి చేస్తాం ఈ సొరంగం పూర్తయితే 3 నుంచి 4లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇప్పటికే 33.5కి.మీ పనులు పూర్తయ్యాయి. మరో 9.5 కి.మీ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అనుకోకుండా జరిగిన దురద్రుష్ట కర ఘటన ఇది. దీనిపై బీఆరెస్ అబద్దపు ప్రచారం చేస్తోంది గతంలోనూ బీఆరెస్ హయాంలో లీకేజీలు జరిగాయి. గతంలో డీవాటరింగ్ కు వాళ్లు రూ. 29 కోట్లు ఇచ్చారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ పవర్ స్టేషన్ ప్రమాదంలో 8 మంది చనిపోతే వాళ్లు అక్కడికి వెళ్లిన పాపాన పోలేదు.

# పోలీస్ శాఖ
# అవసరాలు తీరుస్తాం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, నవభూమి ప్రతినిధి–** దేశంలో తెలంగాణ పోలీస్ కు మంచి పేరు ఉంది రాష్ట్రం నగర రాజ్యముగ అభివృద్ధి చెందుతుంది.. ఆ మేరకు భద్రత పెరగాలి రాష్ట్రంలో ప్రతి పౌరుడు సురక్షితంగా జీవిస్తున్నారు అన్న భరోసాతో ఉండాలి, ఆ మేరకు పోలీసు శాఖ అవసరాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోం శాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన పలు అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. తెలంగాణ రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతుంది, నగర రాజ్యముగ రాష్ట్రం స్థిరపడుతుంది అని వివరించారు. హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న మూడు నగరాలకు తోడు నాలుగవ నగరం ఫ్యూచర్ సిటీ సైతం సిద్ధం అవుతుంది, రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వనరులు, వాతావరణం, ఉపాధి అవకాశాల నేపథ్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ కు, రాష్ట్రానికి వలసలు పెరుగుతున్నాయని ఈ మేరకు భద్రత విషయంలో హోం శాఖ సిద్ధం కావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సరిహద్దుల్లో ఉండే సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరిస్తామని పోలీసు ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు ఉంది, ప్రధానంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం విషయంలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నారు అందుకు ఉన్నతాధికారులు, సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నివాసానికి క్వార్టర్స్ నిర్మించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి



అవకాశం ఉందో వెంటనే ప్రతిపాదనలు పంపించాలని డిప్యూటీ సీఎం పోలీస్ ఉన్నతాధికారులను కోరారు.

సి ఎస్ ఆర్ నిధులు సమీకరించేందుకు అవకాశం ఉన్న ప్రతి చోట అధికారులు ప్రయత్నం చేయాలని, పోలీస్ శాఖ బలోపేతానికి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. గత ఏడాది కాలంగా పోలీస్ శాఖలో భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీల వివరాలు పైన సమీక్షించారు. గ్రేహౌండ్స్, నార్కోటిక్స్, ఇంటలిజెన్స్, ఫైర్, ఎక్స్ సర్వీస్ మెన్ మొత్తం ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు వారి బడ్జెట్ అవసరాల పై సమావేశంలో నివేదిక సమర్పించారు. డిజిపి జితేంద్ర మొత్తం శాఖ పరంగా రానున్నయ్యడానికి అవసరమైన బడ్జెట్ పై నివేదిక సమర్పించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, డీ జీఅభిలాష్ బిస్త్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ సిటీ కమిషనర్ సివి ఆనంద్, రాచకొండ సి పి సుధీర్ బాబు, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి పాల్గొన్నారు

# వేలాల జాతరకు మోటార్స్, ఫిల్టర్స్ కేబుల్ వైర్స్ అందజేత

### దాతలకు ఘనంగా సన్మానం



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 22 (నవభూమి):** వేలాల గట్టు మల్లన్న స్వామి జరగబోయే జాతరకు తనవంతు సహాయంగా పెరలా శ్రీనివాస్ రావు 60000 విలువ గల 5 హెచ్ పి మోటార్, సదా శివ రెడ్డి ఆర్ అండ్ బి కాంట్రాక్టర్ 60000 విలువ గల 5హెచ్ పి మోటార్, తోట లక్ష్మణ్ రావు గోదావరి లో ఫిల్టర్స్ మరియు 500 మీటర్స్ 3/4 కేబుల్ వైర్స్ గ్రామ పంచాయతీకీ ఇచ్చిన దాతలను శాలువాతో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ పిఓ ధర్మరాణి, ఎంపీవో శ్రీపతి బాపు రావు, ఆర్ డబ్లు ఎస్ డీఈఈ %ం% వేళల స్పెషల్ ఆఫీసర్ విద్యా సాగర్, పంచాయతీ కార్యదర్శి సాగె రాకేష్, గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భద్రత, ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 22 (నవభూమి):** జైపూర్ మండలం టేకుమట్ల గ్రామం లోని ప్రాథమికోన్నత పాఠశాలలో బాలిక సాధికారత అను కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా షీ టీం ఎస్సై హైమ, తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ వరలక్ష్మి, మంచిర్యాల జిల్లా మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ప్రీతి విచ్చేసి విద్యార్థులకు, తల్లితండ్రులకు ఇబ్బందులు ఎదురైతే షి టీం ను ఎలా సంప్రదించాలి, మహిళల భద్రత, పిల్లల భద్రత గురించి, చట్టాల గురించి, ఆహారం, ఆరోగ్యం గురించి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. ఉమారాణి మాట్లాడుతూ... ఇలాంటి విషయాల పై అవగాహన విద్యార్థులకే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఉండాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత మన చేతుల్లోనే ఉంటుందని, విపత్కర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, ఎవరిని సంప్రదించాలి అను విషయాల పై చక్కగా వివరించారు అని వారికి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించాలి

**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 22:** పాఠశాల పరిశుభ్రత పాటించడం తో పాటు విద్యాలో విద్యార్థులు ఉన్నతులుగా తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయులు నిరంతర కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ ఉపాధ్యాయులకు సూచించారు. మండలం పరిధిలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, మండల కేంద్రమైన గార్ల లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూరి బా గాంధీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను శనివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, రికార్డులను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు నేటి నుంచి ప్రయత్నాలు జరపాలని, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేయాలని సూచించారు.

## సమాజ సేవలో కాళోజి వాకర్స్ మరో ముందడుగు

# సబ్ జైల్ గ్రంథాలయానికి పుస్తకాలు

**మహబూబాబాద్, ఫిబ్రవరి 22, నవభూమి:** కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ సబ్ జైల్ గ్రంథాలయానికి మహనీయుల జీవిత చరిత్ర మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జైలర్ మల్లెల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పుస్తక పఠనం ద్వారా ప్రతి వ్యక్తిలో మార్పు కలగడమే కాకుండా, మంచి ఆలోచనలను ఏర్పరచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు మైస నాగయ్య, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పుస్తకాలకు ఆర్థిక సహకారం అందించిన గౌరవ సలహాదారులు మైస శ్రీనివాసులు, ప్రముఖ సామాజిక కార్యకర్త, బీసీ రాష్ట్ర నాయకులు శంతన్ రామరాజు, మొగిలి శ్రీనివాస్ రెడ్డి, వినియోగదారుల రక్షణ




మండలి అధ్యక్షులు, న్యాయవాది మామిడాల సత్యనారాయణ, మోక్షగుండం విశ్వేశ్వరయ్య గ్రంథాలయం చైర్మన్ షేక్ జానీ, సబ్ కౌన్సిలర్ బొడ్డుపల్లి, సోమరావు వీరస్వామి, రిటైర్డ్ ఉపాధ్యాయులు బొడ్ల వెంకటయ్య పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం లక్ష్యం

- **వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ వడ్ల నందు, జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి**

**మోమిన్‌పేట్ ఫిబ్రవరి 21 నవభూమి)** గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి అనే సిద్ధాంతం తోనే ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో చేవెళ్ల పార్లమెంట్ లో ఉన్న నియోజకవర్గానికి నాలుగు కోట్ల 50 లక్షల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు దీనిలో భాగంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారి సహకారంతో కేంద్ర నిధుల నుంచి మొట్టమొదటిసారిగా వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట్ మండల పరిధిలోనిమొరంగ పల్లి గ్రామం నందు సీసీ రోడ్ల నిర్మాణ పనులు జిల్లా కోఆర్డినేటర్ వడ్ల నందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి గ్రామ అధ్యక్షుడు మహేందర్ తో కలిసి సిసి రోడ్డు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే అభివృద్ధినిధులన్నీ కేంద్ర ప్రభుత్వానిదే అని కొనియాడారు వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో భారీ మెజార్టీతో బిజెపి పార్టీ గెలవడం ఖాయం అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు సీసీ రోడ్లు డ్రైనేజీ ఏర్పాటుచేసి ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం



పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు మాధవరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ మోమిన్పేట్ మండలబీజేపీ పార్టీ మాజీ అధ్యక్షులు భుజంగ రెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి,బీజేవైఎం ఆర్ టి ఐ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ హర్షవర్ధన్ రెడ్డి, మహేందర్ నాగరాజ్,మోహన్, లక్ష్మయ్య,రాజు,మాణే య్య నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో ఘనంగా కామ్రేడ్ నరసింహ 34 వ వర్ధంతి

- **జోహార్ కామ్రేడ్ నరసింహ,ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం ఉద్యమిద్దాం**
- **సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి**

**వీపనగండ్ల ఫిబ్రవరి 23 నవభూమి–** సిపిఎం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ నరసింహ 34 వ వర్ధంతి సభను వీపనగండ్ల బస్టాండ్ దగ్గర పార్టీ శాఖ కార్యదర్శి ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముందుగా కామ్రేడ్ నరసింహ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ వెంకటయ్య, బాలస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, కామ్రేడ్ నరసింహ 1991 ఫిబ్రవరి 22న నక్సలైట్ల చేతిలో బాంబు దాడిలో చనిపోవడం జరిగింది. కామ్రేడ్ నరసింహ విద్యార్థి దశ నుండ ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో హాస్టల్ విద్యార్థుల సమస్యలపై, ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించేవాడు. కరువు సమయంలో అంబలి కేంద్రాలు నిర్వహించి పేదవాళ్లకు అండగా ఉన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే భూ పోరాటాల్లో ముందుండి పోరాటంలో పాల్గొనేవాడు. పెబ్బేరు కళాశాలలో ఏబీవీపీ అడ్డగా ఉంటే అక్కడ ఎస్ఎఫ్ఐ జెండాను నాటి కళాశాల ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ ని గెలిపించడం జరిగింది. ఈ రకంగా విద్యార్థి ప్రజా పోరాటాల్లో ముందుడి పనిచేస్తున్న క్రమంలో ఓర్వలేని



దుండగులు కామ్రేడ్ నరసింహను చంపడం జరిగింది. తను చంపిన తన నమ్మిన సిద్ధాంతం ఆశయం ఇప్పటికీ బ్రతికి ఉన్నాయని. వారి ఆశయ సాధన కోసం కార్యకర్తలు నిరంతరం పని చేస్తారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతుందని. దీనికి వ్యతిరేకంగా లౌకిక శక్తులను అందర్నీ కలుపుకొని పోరాటాలు నిర్వహించాలని. కుల,మత అసమానతలు లేని సమాజం కోసం పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ వెంకటయ్య, బాలస్వామి, గ్రామ నాయకులు ఆశన్న, ఈశ్వర్, వెంకటేశ్వర్ గౌడ్, రాముడు, రామకృష్ణ ,నవీన్, ఎస్ రవీందర్ రెడ్డి, నక్క విష్ణు, ముంత రాజు, భరత్ రెడ్డి,రామకృష్ణ, శ్రీను, మిద్య వెంకటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు

**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 22 :** ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అడిషనల్ పిడి శ్రీనివాసరావు హెచ్చరించారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఏప్రిల్ 2023 నుండి ఏప్రిల్ 2024 వరకు రూ 3.61 కోట్ల రూపాయల పనులకు సంబంధించి ఆడిట్ నిర్వహించారు. ఈ పనుల్లో రికార్డులు లేకపోవడం, కూలీల సంతకాల దిద్దుళ్లు, కొలతల్లో తేడా, నర్సరీల రికార్డులు లేకపోవడం, నేమ్ బోర్డులు పెట్టకపోవడం, ఇంకుడు గుంటల నిర్మాణ పనులు సరిగా నిర్వహించలేదని రూ 73 వేలు పెనాల్టీ రికవరీ విధించారు. ఈ సందర్భంగా అడిషనల్ పీడీ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలన్నారు. మరో నెల రోజుల్లో జిల్లాలో 7 లక్షల 25 వేల మంది కూలీలు అవసరమని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ నుండి 12 వందల మంది కూలీలకు తగ్గకుండా ఉండే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విద్యుత్ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుగా గుట్టమీది అశోక్

## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా



**మెదక్ ప్రతినిధి నవభూమి :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుగా గుట్టమీది అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం యూనియన్ సమావేశం ఓరం సత్యనారాయణ ఆధ్వర్యంలో మెదక్ డివిజన్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరం సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కమిటీ అధ్యక్ష కార్యదర్శుల అనుమతి మేరకు మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షునిగా అశోక్ ని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకత్వం కంపెనీ అధ్యక్ష కార్యదర్శులు నాపై నమ్మకంతో జిల్లా గౌరవ అధ్యక్ష పదవిని ఇచ్చిన సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూన్నానని ,అదే విధంగా మెదక్ డివిజన్ యూనియన్ సభ్యులకు తూప్రాన్ డివిజన్ యూనియన్ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామని తెలియజేశారు

# మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన ప్రైవేట్ ఓబి కాంటాక్ట్ కార్మికులు



**రామగిరి-నవభూమి:** రామగుండం డివిజన్ లోని ప్రైవేట్ ఓబీ కంపెనీలో పనిచేసే ప్రైవేట్ కాంటాక్ట్ కార్మికులు ప్రైవేట్ ఓబి కంపెనీ యాజమాన్యం తో మాట్లాడి జీతాల పెంపుదలకు కృషి చేసినందుకు శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీకి విచ్చేసిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కాంటాక్ట్ కార్మికులు, ఓబి కాంట్రాక్ట్ వోల్వో డ్రైవర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో ఆడబిడ్డ పెళ్లికి సహాయం

**రామగిరి-నవభూమి:** రామగిరి మండలం పన్నూరు లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన జక్కుల రాజయ్య పోసాని గార్ల కూతురు లాస్య పెళ్లి విషయం మరియు వారి ఆర్థిక పరిస్థితి సింగరేణి యువ బలగం దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన జిడికె 2ఇంక్లైన్ లో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్న ఆరెపల్లి బాలకృష్ణ వారి జన్మదినం సందర్భంగా, సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి సెంటినరీకాలనీ లోని సింగరేణి సెక్యూరిటీ కార్యాలయం వద్ద శ్రీ శ్రీ తయంబకేశ్వర ఆలయంలో పెళ్లి జరగగా అక్కడే 50కిలోల బియ్యం అందజేసి, నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. మీరు కూడా మీ సంతోషకరమైన కార్యక్రమాలలో తోటి వారికి సహాయం చేసి పెద వారికి సాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం ప్రతినిధులు బుడిగే క్రాంతి, మండ సురేష్, సమ్మయ్య యాదవ్, డొంతుల సురేష్, మోతుకూరి రాజు పాల్గొన్నారు



# కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించుకుందాం

- మెదక్ జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చుకుందాం
- 14 నెలల్లోనే 56వేల ఉద్యోగాలు ఇచ్చాం
- రాష్ట్రఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- బీజేపీ ఎంపీలు ఉన్నా తెలంగాణకు బడ్జెట్లో ఏమి తెచ్చారు
- గాడిద గుడ్డు తప్ప..
- జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ
- 10 యేండ్లలో చెయ్యని అభివృద్ధి మెదక్‌లో ఇప్పుడు జరుగుతుంది
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ నవభూమి ప్రతినిధి:** మెదక్ జిల్లా ఎడ్యుకేషన్ హబ్బుగా మారాలంటే కాంగ్రెస్ అధిష్టానం బలపరిచిన అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రుల సన్నాహక సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్ లో ఉమ్మడి మెదక్ జిల్లా, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పట్టభద్రుల తో సన్నాహక సమావేశం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఈ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకం అని మన అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్యావేత్త నరేందర్ రెడ్డి ని గెలిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపైన ఉందన్నారు. 30ఏండ్లు గా విద్యా రంగంలో నరేందర్ రెడ్డి సేవ చేస్తున్నారన్నారు. అంతే కాకుండా ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకొని మెదక్ జిల్లా ను ఎడ్యుకేషన్ హబ్బు గా మార్చుకుందామన్నారు.

14 నెలల కాంగ్రెస్ పాలనల్లో ఒక్కో హామీ అమలు చేస్తున్నామని జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని చెప్పి 56వేల మందికి ఉద్యోగాలు కల్పించినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉంది దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో చట్టాలు తెచ్చిందన్నారు. 1931లో కుల ఘనన చేసిన తర్వాత మళ్ళీ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం కుల ఘనన చేస్తుంది. ఆరు మసాల్లో ఎస్సి వర్గీకరణ పై క్యాబినెట్ అమోధించి అసెంబ్లీ తీర్మానం చేశాం మెదక్ ను సిరిసిల్ల జోన్ నుండి చార్మినార్ జోన్ లో కలిపేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానాని హామీ ఇచ్చారు. రానున్నస్థానిక సంస్థల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర అన్ని వర్గాల ను ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీలో మహిళా నాయకత్వం ఎదగాలన్నారు. 27న జరిగే గ్యాడ్యుయేట్స్ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూమన పారిపాలనకు ఈ ఎన్నిక నిలువుటద్దం అని నరేందర్ రెడ్డి విద్యావంతులు కాంగ్రెస్ బలపరించిందో అప్పటి నుంచే ప్రచారంలో కాంగ్రెస్ ముందుందన్నారు. ఇది మనకు ఒక ఛాలెంజ్ అని లక్షలాది మంది విద్యార్థులను మన సమాజానికి తెలిసినవాళ్ళు పేద పిల్లలకు ఎంతో సేవ చేసిన వ్యక్తి నరేందర్ రెడ్డి విద్యావ్యవస్థ మీద అనుభవం ఉన్న వ్యక్తి అని అన్నారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ బీఆర్ ఎస్10 యేండ్ల పాలనలో అభివృద్ధి శూన్యం అని కేవలం దోచుకున్నారని ఎద్దేవా చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలలో మెదక్ కు మెడికల్ కాలేజ్, పెండింగ్ లో ఉన్నా అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అన్నారు. నేను మాటలు చెప్పాను చేసి చూపిస్తా ఏ ముఖ్యమంత్రి రాని ఏడుపాయల అమ్మవారి దర్శింకున్నారని గుర్తు చేశారు. అనంతరం అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మీ మెదక్ జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చెడమే కాకుండా పెండింగులో ఉన్న ఫీజు రియంబర్ మెంట్స్ విడుదల అయ్యేలా చూస్తానని జిల్లా లో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, దుబ్బాక ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్ర పాల్ ,పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పరుశురాం గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫిజోద్దీన్, నాయకులు శ్రీనివాస్ చౌదరి, సుప్రభాత రావు,వివిధ మండల లా అధ్యక్షులు ,మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పట్టభద్రులు పాల్గొన్నారు.









# తెలుగుదేశం పార్టీ అంటే కెసిఆర్‌కు భయం ఎందుకు?

## టీడీపీ ఇల్లందు నియోజకవర్గ నేత ముద్రగడ వంశీ

**ఇల్లెందు ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ రూపంలో తెలంగాణ రాజకీయాల్లోకి వస్తున్నారని, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల వ్యాఖ్యలు చేయడాన్ని అలాగే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చంద్రబాబు నాయుడు ని తెలంగాణలో కాళ్లు పెట్టనివ్వలేదని అహంకారపూరితమైన వ్యాఖ్యలను కూడా టిడిపి ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ తీవ్రంగా ఖండించారు. శనివారం ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలోని టీడీపీ ఆఫీస్ లో మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు అంటే కెసిఆర్ కు ఎందుకింతభయం...? ప్రాంతాల పేరిట వైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్థబుద్ధితోవ్యవహరించిన కేసీఆర్ చంద్రబాబును విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల ఓ విజన్ కలిగిన నాయకుడని అన్నారు. ఆనాడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు తెలుగుదేశం వైకరి తెలుపాలంటే..

## అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పర్యటించిన డైరెక్టర్ పి అండ్ పి





**రామగిరి-నవభూమి:** సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు శనివారం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు. నూతనంగా డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ గా పదవి భాద్యతలను స్వీకరించి మొదటి సారిగా జి.యం. కార్యాలయానికి విచ్చేసిన వారిని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు ఇతర అధికారులు సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంబధిత అధికారులతో అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ సంబంధించిన సాల్వేజింగ్ పనులు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటు జియం బండి సత్యనారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు రాజేంద్ర కుమార్, టి.రఘురాం, పి.డి.సుధాకర్, షబిరుద్దీన్, రాజేశం, మతీన్ హుస్సేన్, పాల్గొన్నారు

## లక్కారంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

### పేదవారి కోసం 220 రూపాయలకే ఉచిత కంటి ఆపరేషన్ - క్లబ్ ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి

**రామగిరి-నవభూమి:** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి సహకారంతో ఫిబ్రవరి 24 సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు లక్కారం గ్రామ పంచాయతీ భవనం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరంలో కంటి చూపులో లోపాలున్న వారికి డాక్టర్ల చే పరీక్ష చేయించి వారిలో మోతే బిందు (కంటిలో శుక్లాలు) ఉన్న వారిని గుర్తించి ఆపరేషన్ అవసరమైన వారిని వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ కరీంనగర్ తీసుకువెళ్లి రేకుర్తి కంటి ఆసుపత్రి లో ఉచితంగా ఆపరేషన్ చేయించబడును అని తెలిపారు. అలాగే ఆసుపత్రి నందు భోజనం, వసతి, కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇవ్వబడును. బయట కార్పొరేట్ ఆసుపత్రిలో ఇట్టి ఆపరేషన్ కి 15 నుండి 20వేల రూపాయలు ఖర్చు అవుతుందని కానీ పేద వారికి సహాయం చేయాలని సంకల్పంతో లయన్స్ క్లబ్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో కేవలం 220 రూపాయలకే ఇట్టి ఆపరేషన్ చేయించడం జరుగుతుందన్నారు. కావున ముత్తారం మండల ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ కంటి ఆపరేషన్ కి వచ్చి వారు తమ వెంట ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డ్, మొబైల్ ఫోన్, బ్లాంకెట్ వెంట తీసుకొని రావాలని మరియు రక్త పరీక్షల నిమిత్తము 220 రూపాయలు తెచ్చుకోగలరని కోరారు. మరిన్ని వివరాలకు అబ్బూ కేశవ రెడ్డి 9849885837, గంట వెంకటరమణ రెడ్డి 9849655990 లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ, క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, ఉపాధ్యక్షులు కదార కళాధర్ రెడ్డి, శ్రీధర్, గ్రామ కార్యదర్శి దిలీప్, క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, తాళ్లపల్లి చంద్రమౌళి, మద శ్రీకాంత్ పాల్గొన్నారు



# కామన్ మెన్‌తో బిజినెస్‌మెన్ల పోటీ

- సమాజ సేవను గుర్తించండి
- స్వతంత్ర అభ్యర్థిగా పట్టభద్రులు ఎమ్మెల్సీగా పోటీలో ఉన్న
- సంఘసంస్కర్తగా గెలిపించాలని కోరుతున్న
- పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**జన్నారం, నవభూమి :-** కామన్ మెన్ తో బిజినెస్మేన్లు పోటీ లో ఉన్నారని, సంఘసంస్కర్తగా సమాజ సేవను గుర్తించండి అని స్వతంత్ర అభ్యర్థిగా పట్టభద్రులు ఎమ్మెల్సీగా పోటీలో ఉన్న తనను ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కోరారు. ఈ మేరకు శనివారం నిజామాబాద్ ట్రస్మా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టపద్రుడా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా ట్రస్మా సంఘంలో తన వంతు విధులు నిర్వహించి ప్రైవేట్ పాఠశాలలను పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరిగింది. విపత్కర పరిస్థితులలో ఉన్న ప్రైవేట్ విద్యారంగంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఆపత్కార భృతి మూడు నెలలు రాష్ట్ర మొత్తంలో రెండున్నర లక్షల ఉపాధ్యాయులకు 2000 రూపాయలు, 25 కిలోల బియ్యాన్ని చొప్పున అందజేయడం జరిగిందన్నారు. మానవయ్య విలువలను పెంపొందించడానికి స్థాపించిన ప్రజ్ఞా సంస్థకు రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశానని ప్రజ్ఞా వికాస్, ఇతర సంస్థలతో కలిపి పట్టభద్రుల వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని వివరించారు. సేవా కార్యక్రమంలో భాగంగా 2000 మంది విద్యార్థులకు జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీలలో ప్లీజ్ రాయికి ఉచితంగా అడ్మిషన్లను ఇప్పించాను. కలమడుగు పాఠశాలను దత్తత తీసుకొని గత పది సంవత్సరాలుగా ప్రతి విద్యార్థినికి ఉచితంగా రాత పుస్తకాలు అందించాను అదే విధంగా పాఠశాలకు త్రాగునీటి సదుపాయం కోసం ఆరో ప్లాంట్లను ఇప్పించాను. 3000 మందికి పైగా విద్యార్థులకు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలను గుర్తించడం జరిగింది. విద్య హక్కు చట్టం ప్రకారం 25% పేద విద్యార్థులకు ఉచిత విద్య కొరకు ప్రభుత్వం ద్వారా రియంబర్స్మెంట్ వచ్చేలా కృషి చేస్తాను. మోడల్ స్కూల్ టీచర్స్ కి 010 ద్వారా వేతనాలు అందజేసి కారుణ్య నియామకాలు చేపట్టేలా కృషి చేస్తానన్నారు. గురుకుల టీచర్స్ కి మినిమం టైం స్కేల్ వర్తింపజేస్తూ, 12 నెలల వేతనంతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించేలా కృషి, ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతన చట్టం, ఉద్యోగ భద్రత కల్పించి వారికి సంరక్షణ చట్టం తీసుకురావడానికి కృషి, కేజీబీ ఉపాధ్యాయులకు ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేస్తూ సర్వీస్, రెగ్యులరైజ్ చేసేలా కృషి చేస్తానని తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో చిన్న డి ఏ మరియు పీఆర్సీ లను అమలు అయ్యేలా కృషి , సి.పి.ఎస్ రద్దు కొరకు కృషిచేసి ఓ.పి.ఎస్ విధానాన్ని కొనసాగించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానన్నారు. 41 సి.ఆర్.సి. సి చట్టంలో సవరణ చేసేందుకు కృషి చేస్తాను. జూనియర్ లాయర్స్ కి స్టిఫండ్ వచ్చేలా ప్రయత్నం చేస్తానన్నారు. ప్రైవేటి పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది, జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరుకు ప్రయత్నిస్తాను. అసంఘటితముగా ఉన్న అన్ని రంగాల ప్రైవేట్ ఉద్యోగుల కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇప్పించుటకు కృషి చేస్తాను. ప్రైవేట్ ఉద్యోగులందరికీ 61 సంవత్సరాలు పూర్తయిన వెంటనే జీవన భృతి పెన్షన్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వాన్ని ఒప్పిస్తాను. అన్ని రంగాలలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరుద్యోగులు అందరికీ నిరుద్యోగ భృతి అందేలా చూస్తాను. కి కృషి చేస్తాను మరియు వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటాను అర్హులైన నిరుద్యోగులందరికీ వివిధ వృత్తి విద్య కోర్సులలో కంప్యూటర్ రంగాలలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తాను అని తెలియజేశారు. నిరుద్యోగుల కొరకు ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేసేలా కృషి చేస్తాను ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను సూచించే విధంగా ఉద్యోగ క్యాలండర్ రూపకల్పనకు కృషి చేస్తానన్నారు. ప్రతి జిల్లా మండల కేంద్రాలలో ఉన్న లైబ్రరీల బలోపేతానికి కృషి, వివిధ వ్యాపారాలకు మరియు చిన్న మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థికంగా నిలదొక్కుకొనుటకు ప్రభుత్వ సబ్సిడీతో దీర్ఘ మధ్యకాళిక రుణాలు మంజూరు చేయిస్తాను అని అన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వేతన సవరణ ఉద్యోగ భద్రత కల్పించేలా కృషి, న్యాయవాదుల వైద్యుల, బ్యాంకు ఉద్యోగుల, సింగరేణి ఉద్యోగుల, కార్మికుల, ఆర్టీస్ ఉద్యోగుల, మున్సిపాలిటీ ఉద్యోగుల, వ్యాపారుల మరియు వివిధ రంగాలలోని వారి సమస్యల పరిష్కారానికి కృషి, విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య కొరకు ప్రభుత్వం ద్వారా రియంబర్స్మెంట్ వచ్చేలా కృషి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ప్రభుత్వ విద్యా రంగంలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టి పక్కా ప్రణాళికలతో నాణ్యమైన నైపుణ్యమైన విలువలతో కూడిన విద్య అందేలా శాయాశక్తుల కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం పట్టభద్రుడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు బిజెపి పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఎన్నికల్లో గెలిచేందుకు కోట్ల రూపాయలను ఖర్చులు చేస్తున్నారన్నారు. ఈ విషయమై ఎన్నికల అధికారికి ఫిర్యాదు సైతం చేస్తామని తెలిపారు. బిజినెస్మేన్లుగా ఉన్న వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా బిజినెస్మేన్ గానే వ్యవహరిస్తారని సర్వీస్మెన్ గా పనికిరారని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు గమనించి సేవ చేసే వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులు తనను ఆశీర్వదించి సీరియల్ నెంబర్ 47 లో ఉండే యాదగిరి శేఖర్ రావు పేరు ముందు అంకెల్లో ఒకటి రాసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి జయ సింహా గౌడ్, జిల్లా అధ్యక్షులు నిత్యానందం, ప్రధాన కార్యదర్శి అరుణ్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నరసింహారావు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్, నారా గౌడ్, పాఠశాల శ్రీనివాస్, నగేష్, పృధ్వి, తదితరులు పాల్గొన్నారు





